

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

# గండ్రను మరోసారి ఆశీర్వదించండి

- వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి
- గ్రామాల్లో ఇంటింటా ప్రచారం

శాయంపేట, నవంబర్ 14 : బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని మరోసారి అశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి కోరారు. మండలంలోని నర్సింహులపల్లి, గట్లకానిపర్తి, సూరంపేట, కొత్తగట్టుసింగారం, తహారాపూర్, గోవిందాపూర్, జోగంపల్లి గ్రామాల్లో మంగళవారం ఆమె విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో మాట్లాడుతూ ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి అభివృద్ధి చేసే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలన్నారు. కేసీఆర్ నేతృత్వంలో పదేళ్లు జరిగిన అభివృద్ధి కళ్ల ముందు ఉందన్నారు. గ్రామాల్లో జరిగిన ప్రగతిని చూడలేని ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తున్నారన్నారు. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, పింఛన్లు అందుతున్న ప్రతి ఒక్కరూ కేసీఆర్‌కే ఓటేయాలన్నారు. రైతుబంధు అందించి ఆర్థికంగా అండగా ఉంటున్న కేసీఆర్ సర్కారు రైతుల రుణమాఫీ చేసిందన్నారు. ఎన్నికష్టాలు ఎదురైనా సంక్షేమ పథకాలు ఆపలేదన్నారు. మంచి పరిపాలన అందించే నాయకుడు కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్ స్థాయికి తీసుకొచ్చాడన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ప్రపంచమంతా మాట్లాడుతోందని, ఎస్సారెస్పీ కాల్వల నిండా నీళ్లు వస్తున్నాయన్నారు. గతంలో నెర్రెలు బారిన చెరువులు, కుంటలు నేడు నీటితో కళకళలాడుతున్నాయన్నారు. గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్లు ఏర్పాటు చేసి చెత్తను డంపింగ్ యార్డులకు తరలిస్తూ శుభ్రంగా ఉంచుతున్నామన్నారు. చిన్న తండాలను పంచాయతీలుగా చేశారని, ఊరికో కార్యదర్శిని నియమించి పాలనను అందిస్తున్న ఘనత కేసీఆర్ సర్కారుదేనన్నారు. చిన్న గ్రామాల్లోనూ సీసీ రోడ్లు, నర్సరీలు, ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారన్నారు. చదువుకునే పేద పిల్లలకు గురుకులాలు ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయిలో విద్యను ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరెన్ని చెప్పినా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండే నాయకుడు గండ్ర వెంకటరమణారెడ్డిని మూడోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈనెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



వివిధ వేషధారణలో విద్యార్థులు

## ఘనంగా బాలల దినోత్సవం

శాయంపేట, నవంబర్ 14 : నెహ్రూ జయంతిని పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు పలు వేషధారణల్లో ఆకట్టుకున్నారు. శాయంపేటలోని నవోదయ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మామిడి పృథ్వీ మాట్లాడుతూ నేటి పిల్లలు ఆచరణాత్మకంగా నేర్చుకునే విధానాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ అనురాధ, ఉపాధ్యాయులు స్వాతి, ప్రసూన, జయ, మాధవి, సౌమ్య, మౌనిక, ఐశ్వర్య, సుమలత, సంధ్యారాణి, సందీప్, శివ రాజేందర్, వెంకట్ పాల్గొన్నారు.

# ఎవుసమే తెలియదు.. గ్యారెంటీలా..?

- రైతులు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలా..
- మూడు గంటల కరెంటుతో పంటలు పండించాలా
- తెలంగాణ రాష్ట్రం అవసరం లేదట
- అవగాహనలేని వారికి పార్టీ పగ్గాలు
- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- భూపాలపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం



కమలాపూర్‌లో మాట్లాడుతున్న భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ) : ఎవుసమే తెలియని కాంగ్రెస్ నాయకులు గ్యారెంటీల పేరుతో ప్రజల్లోకెళ్లడం విడ్డూరంగా ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి మండలం కమలాపూర్, ఆముదాలపల్లి, రాంపూర్, గొల్లబుద్దారం, దూదేకులపల్లి, దీక్షకుంట, పంబాపూర్, నందిగామ, ఆజంనగర్, నాగారం గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి గండ్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల కరెంటు చాలని, 10హెచ్‌పీ మోటరు పెట్టుకుంటే గంటకు ఎకరం భూమి పారకం చేయొచ్చని వ్యవసాయంపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చే మూడు గంటల కరెంటు కోసం రైతులు 10హెచ్‌పీ మోటర్లను కొనుక్కోవాలా అని ప్రశ్నించారు. ప్రస్తుతం రైతుల వద్ద ఉన్న మోటర్లతో మూడు గంటల కరెంటుకు ఎకరం కూడా పారదన్నారు. వ్యవసాయంపై ఏ మాత్రం అవగాహన లేని రేవంత్‌రెడ్డి టీ పీసీసీ చీఫ్‌గా కొనసాగడం బాధాకరమన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం సైతం అవసరం లేదని, సమైక్య పాలనలోనే అభివృద్ధి జరిగిందని చెప్పుతూ తను సమైక్యవాది అని నిరూపించుకున్నారన్నారు. ఆరు హామీలపై జనం మండిపడుతున్నారని, కర్ణాటకలో కరెంటు కష్టాలపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం దేశానికే దిక్సూచి అన్నారు. 75 సంవత్సరాల ప్రజాస్వామ్యంలో ఏ సీఎం చేయలేని పనులను కేసీఆర్ చేసి చూపించారన్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదన్నారు. ప్రచారంలో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్య, జడ్పీ వైస్ చైర్మన్ కళ్లెపు శోభా రఘుపతిరావు, ఎంపీపీ మందల లావణ్య, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు పాలకుర్తి రఘుపతి గౌడ్, నాయకులు ముద్దమల్ల భార్గవ్, భీముని శరత్, పింగిళి రవీందర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కృష్ణకాలనీ : గడ్డిగానిపల్లిలో వెంకటరాణి ప్రచారం



ఎండీ క్వార్టర్స్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



భూపాలపల్లి రూరల్ : బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం

# కారు.. ప్రచార జోరు

- ఉత్సాహంగా పాల్గొంటున్న శ్రేణులు
- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో వివరణ
- కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థన
- గండ్రను గెలిపించాలని వినతి

కృష్ణకాలనీ, నవంబర్ 14 : బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ భూపాలపల్లి మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. మంగళవారం 1వ వార్డు సెగ్గంపల్లి, గడ్డిగానిపల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి, 12వ వార్డు కాశీంపల్లిలో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, 28వ వార్డు ఎండీ క్వార్టర్స్‌లో అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, 27వ వార్డు జవహర్‌నగర్ కాలనీలో ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్‌రెడ్డి, 2వ వార్డు ఫక్కీరుగడ్డ, 3వ వార్డు సీఆర్‌నగర్‌లో కౌన్సిలర్లు ఆకుదారి మమతా రాయమల్లు, పిల్లలమర్రి శారదా నారాయణ, 4వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, 5వ వార్డు యాదవ కాలనీలో ఇన్‌చార్జి సింగనవేణి విజేతా చిరంజీవి, 6వ వార్డు కృష్ణకాలనీ, 7వ వార్డు సీ–2 క్వార్టర్స్, 8వ వార్డు జవహర్‌నగర్ కాలనీ, 11వ వార్డు వేశాలపల్లి, 13వ వార్డు కాశీంపల్లి, 14వ వార్డు జంగేడు, 18వ వార్డు గాంధీనగర్, 23, 24, 25 వార్డుల్లోని కారల్ మార్క్స్‌కాలనీ, 26వ వార్డు టీ–2 క్వార్టర్స్, 30వ వార్డు రెడ్డికాలనీలో కౌన్సిలర్లు ఎడ్ల మౌనిక శ్రీనివాస్, కొక్కుల స్వరూపారాణి, నూనె రాజు, బానోత్ రజితాజుమ్మలాల్, మంగళపెల్లి తిరుపతి, ధార పూలమ్మ, నాగుల శిరీషా దేవేందర్‌రెడ్డి, మేకల రజితా మల్లేశ్, శిరుప అనిల్, సజ్జనపు స్వామి, పానుగంటి హారికా శ్రీనివాస్, మాడ కమలా లక్ష్మారెడ్డి, 15వ వార్డు కాకతీయకాలనీలో ఇన్‌చార్జి పెద్దిరెడ్డి దేవేంద్ర జనార్దన్‌రెడ్డి, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి, రామప్ప కాలనీలో అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారాల్లో దొంగల ఐలయ్య, ఇర్ఫాన్, బడితల సమ్మయ్య, బీబీ చారి, బండారి రవి, రామయ్య, సుధాకర్, బోయిని అనిల్, రత్నం సమ్మిరెడ్డి, గండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**పట్టణంలో..**

భూపాలపల్లి రూరల్ : కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ భూపాలపల్లి బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో 16, 17, 29వ వార్డుల్లో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు, మ్యానిఫేస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్, జీ కుమార్, సంగెం రాజయ్య, రమేశ్, యూత్ నాయకులు భూక్యా శ్రీరామ్, బుర్ర రాజు, దాసరి బ్రహ్మారెడ్డి, కట్ట నరసింహాచారి, శ్రీనివాస్ రెడ్డి, చుక్క బాలరాజు గౌడ్, భాస్కర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**టేకుమట్లలో..**

టేకుమట్ల : మండలంలోని పెద్దంపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకులు నిమ్మల ప్రవీణ్, వంశీ, ఠాగూర్, ఓంకార్, శివ బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల వసంత, పొలాల సరోత్తంరెడ్డి, ఎంపీటీసీ గంధం వజ్ర సారయ్య, ఆది సునీతారఘు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగారెడ్డి, ఐలయ్య, రామారావు, మహిపాల్‌రెడ్డి, వెంటేశ్వర్‌రెడ్డి, విఘ్నేష్, అనిల్ కుమార్, రాజు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాలలో..**

చిట్యాల : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ గొర్రె సాగర్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ రవీందర్‌రావు నైన్‌పాక, చిట్యాల మండల కేంద్రంలో ప్రచారం చేశారు. మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమాల్లో నాయకులు తౌటం నవీన్, పుల్లూరి సతీశ్, కొత్తూరి రాజిరెడ్డి, పాండ్రాల వీరస్వామి, మాసు రమేశ్ పాల్గొన్నారు.

**రేగొండలో..**

రేగొండ : బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం గోరికొత్తపల్లి మండలంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు, రేగొండ, గోరికొత్తపల్లి మండలాల బీఆర్‌ఎస్ అధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటువేసి గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో సర్పంచ్‌లు కుసుంబ రంజిత్, నడిపెల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఐలు శ్రీధర్‌గౌడ్, ఎంపహమీద్ తదితరులు పాల్గొన్నారు.